UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002
ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee
9440016343

P. Babu Reddy
9490300650

ప్రచురణార్థం

తేది: 02.08.2020

# మున్సిపల్ శాఖలో అక్రమ బదిలీలు నిలుపుదల చేయాలి - యుటిఎఫ్

బదిలీల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల చేయకుండా రాజకీయ నాయకుల సిఫార్సుతో మున్సిపల్ శాఖలో ఉపాధ్యాయుల బదిలీలు చేయుటకు తెరలేపారని దీన్ని విరమించుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ,పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అందరికీ న్యాయం చేయాల్సిన మంత్రులు కొంత మందికి మాత్రమే బదిలీల షెడ్యూలు రాకముందే ప్రత్యేకంగా బదిలీలు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు.

ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని ఒకవైపు చెబుతూ మరోవైపు అక్రమంగా బదిలీలకు ఉత్తర్వులు సిద్ధం చేయడాన్ని వారు ఖండించారు.

సిఫార్సు బదిలీలు నిలుపుదల చేసి మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా బదిలీలు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి